క్లుప్తంగా

పారిశుధ్య చర్యలు మరింత మెరుగుపరచాలి

పెదపూడి: గ్రామాల్లో పారిశుధ్య చర్యలు మరింత మెరుగుపరచాలని ఈఓపీఆర్డీ ఎం.సత్యనారాయణరెడ్డి అన్నారు. ఆయన పెదపూడి, పుట్టకొండ గ్రామాల్లో పారిశుధ్య చర్యలను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమల నివారణకు ఎబేట్ మందు పిచికారీ చేయాలన్నారు. గ్రామాల్లో ప్రజలకు క్లోరినేషన్ చేసిన తాగునీరు సరఫరా చేయాలన్నారు. గ్రామ పంచాయతీల్లో పన్నుల వసూళ్లు వేగంగా పూర్తి చేయాలన్నారు. ఆయన వెంట ఆయా గ్రామాల సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది ఉన్నారు.

ఘనంగా దోసాలమ్మ తీర్థం


దోసాలమ్మ అమ్మవారు

బిక్కవోలు: మండలంలోని కొమరిపాలెంలో కొలువైన దోసాలమ్మ తీర్థం శనివారం ఘనంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారికి కానుకలు సమర్పించుకుని, మొక్కుబడులు చెల్లించుకున్నారు.

కేంద్ర పథకాలపై ప్రచారం


బూరుగుపూడిలో పోస్టర్లు పంపిణీ చేస్తున్న బీజేపీ నాయకులు

మధురపూడి: కేంద్ర ప్రభుత్వం అమలు జరుపుతున్న సంక్షేమ పథకాలను ప్రచారం చేసేందుకు బీజేపీ చేపట్టిన పల్లెకు పోదాం కార్యక్రమం శనివారం కోరుకొండ మండలంలో జరిగింది. ఆ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ నీరుకొండ వీరన్న చౌదరి ఆధ్వర్యంలో బూరుగుపూడి, మధురపూడి, గాడాల గ్రామాల్లో ఆ పార్టీ నాయకులు పర్యటించారు. ఈ సందర్భంగా పోస్టర్లు, క్యాలెండర్లను ప్రజలకు పంపిణీ చేశారు. ఆయా గ్రామాల్లోని విద్యాసంస్థలు, హెల్త్ సెంటర్లను పరిశీలించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి బత్తిన వీరాంజనేయులు, జిల్లా కార్యవర్గ సభ్యులు తిరుమలనాథుని వేంకటేశ్వరరావు, నాయకులు ఖండవల్లి సాయి, ఎస్.నరేష్ పాల్గొన్నారు.

ఏడు శనివారాల వ్రతం ప్రారంభం


ప్రత్యేక అలంకరణలో వేంకటేశ్వర స్వామివారు

పెదపూడి: మండలంలోని సంపర వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో మాఘ మాసం సందర్భంగా స్వామివారికి ఏడు శనివారాల వ్రతం ఆలయ ప్రధాన అర్చకుడు ఖండవిల్లి హనుమంతాచార్యులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి పంచామృతాభిషేకాలు, తులసి పూజ, అమ్మవారికి కుంకుమ పూజలు చేశారు. భక్తులచే వ్రతాన్ని ఆచరింపచేశారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి అద్దంకి ముక్తేశ్వరరావు, నాగరాణి దంపతులు స్వామిని దర్శించుకుని పూజలు చేశారు.

జీవనజ్యోతి బీమాపై అవగాహన

మధురపూడి: ప్రధాన మంత్రి జీవన్‌జ్యోతి బీమా యోజనపై శనివారం కోరుకొండ మండలం గాదరాడలో అవగాహన కల్పించారు. యూనియన్ బ్యాంక్ పశ్చిమగానుగూడెం శాఖ, ఇంటిగ్రా మైక్రో సిస్టమ్ లిమిటెడ్ కంపెనీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. బ్యాంకు మేనేజర్ ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన ఖాతాదారులందరూ ఏడాదికి రూ.20, రూ.446 చొప్పున బ్యాంకులో జమచేసి, దాన్ని బీమా ప్రీమియంగా చెల్లించాలన్నారు. ప్రమాదవశాత్తూ మరణిస్తే రూ.5 లక్షలు, సహజ మరణం అయితే రూ.2 లక్షల బీమా లభిస్తుందన్నారు. కార్యక్రమంలో ఎం.సుధీర్ బాబు, గొల్లవిల్లి అశోక్‌కుమార్ పాల్గొన్నారు.

ఇంటి ముంగిటకే రేషన్


పందలపాకలో ఎండీయూ వాహనం వద్ద రేషన్ తీసుకుంటున్న లబ్ధిదారులు

బిక్కవోలు: గతంలో టీడీపీ హయాంలో రేషన్ సరకుల కోసం లబ్ధిదారులు రోజుల తరబడి రేషన్ దుకాణాల చుట్టూ తిరగడమే కాకుండా నిత్యం గంటలకొద్దీ నిరీక్షించాల్సిన పరిస్థితి తలెత్తేది. కిలోమీటర్ల మేర నడుచుకుని వెళ్లాల్సి వచ్చేది. దీనివల్ల ప్రధానంగా కూలి పని చేసుకునేవారు, చిరుద్యోగులు ప్రతి నెలా రేషన్ సరకుల కోసం తిరగడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. వృద్ధులు, దివ్యాంగులైతే మరిన్ని అవస్థలకు లోనయ్యేవారు. అయితే వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రేషన్ వాహనాలను(ఎండీయూ) అందుబాటులోకి తీసుకొచ్చి ఇంటి ముంగిటకే సరకులను అందిస్తున్నారు. దీంతో సుదూర ప్రాంతాలకు నడిచి వెళ్లాల్సిన అవస్థలతో పాటు రోజుల తరబడి పనులు మానుకుని తిరగాల్సిన దుస్థితి తప్పింది. ప్రభుత్వం సాయంపై నియోజకవర్గంలో అనపర్తి, బిక్కవోలు, పెదపూడి, రంగంపేట మండలాల్లోని రేషన్ కార్డుదారులంతా సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

నియోజకవర్గంలో

మండలం	రేషన్ కార్డులు
అనపర్తి	23,175
బిక్కవోలు	23,146
రంగంపేట	20,323
పెదపూడి	23,932
	90,576

రేషన్ కష్టాలు తీరాయి



గతంలో చాలా కష్టాలు పడితే గాని రేషన్ సరకులు వచ్చేవి కావు. వైఎస్సార్ సీపీ అధికారంలో వచ్చిన తరువాత రేషన్ కష్టాలు గట్టెక్కాయి. రేషన్ సరకుల కోసం నడుచుకుని ఉదయం వెళితే సర్వర్ పనిచేయడం లేదంటూ రోజుల తరబడి తిప్పేవారు. ప్రస్తుతం ఇంటి ముంగిటకే తీసుకొచ్చి సరకులిస్తున్నారు.
– కాల్వ రేకేలమ్మ, ఊలపల్లి

నడిచే కష్టం తప్పింది



రేషన్ సరకుల కోసం కిలోమీటర్ల దూరం నడిచే కష్టం, పనులు మానుకుని రోజూ రేషన్ దుకాణం చుట్టూ తిరగాల్సిన అవస్థ తప్పాయి. ఇంటి వద్దకే వచ్చి రేషన్ సరకులు ఇచ్చేలా ఏర్పాట్లు చేసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నాం. పేదల ప్రభుత్వానికి రుణపడి ఉంటాం.
– కర్రి సత్యవతి, పందలపాక

టీటీడీ సహకారంతో ఆలయాల అభివృద్ధి


ట్రస్టు సభ్యులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే జక్కంపూడి రాజా

- 115 దేవాలయాలకు రూ.11.50 కోట్లు మంజూరు
- కమిటీ సభ్యులకు చెక్కులు అందించిన ఎమ్మెల్యే జక్కంపూడి రాజా

రాజానగరం: తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) సహకారంతో నియోజకవర్గంలో పలు ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని స్థానిక ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జక్కంపూడి రాజా తెలిపారు. ఇందులో భాగంగా 115 దేవాలయాలకు రూ.11.50 కోట్లు మంజూరయ్యాయన్నారు. రాజానగరం మండలంలో 46, కోరుకొండ మండలంలో 38, సీతానగరం మండలంలో 28 ఆలయాలతో పాటు రాజమహేంద్రవరం రూరల్ మండలంలోని 3 ఆలయాల అభివృద్ధికి వీటికి కేటాయించారన్నారు. టీటీడీ శ్రీవాణి ట్రస్టు ద్వారా విడుదలైన రూ.45.44 లక్షలకు సంబంధించి చెక్కులను ఆయా ఆలయాల ట్రస్టు సభ్యులకు శనివారం అందజేశారు. వీటిలో నామవరంలోని శ్రీకృష్ణుని ఆలయానికి రూ.6.72 లక్షలు, కొత్త తుంగపాడులోని విఘ్నేశ్వరస్వామి ఆలయానికి రూ. 8 లక్షలు, సంపత్ నగరంలోని సీతారామాలయానికి రూ. 8 లక్షలు, వేంకటేశ్వరస్వామి ఆలయానికి రూ. 8 లక్షలు, కూనవరంలోని శ్రీకృష్ణుని ఆలయానికి రూ.6.72 లక్షల చొప్పున ఆయా కమిటీల సభ్యులకు అందజేశారు.

మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట


అనపర్తిలో సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి

- ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి
- అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు

అనపర్తి: మౌలిక సదుపాయాల కల్పన ద్వారా గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు. అనపర్తిలో రూ.3.89 కోట్ల వ్యయంతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను ఎమ్మెల్యే శనివారం ప్రారంభించారు. స్థానిక ఇందిరానగర్‌లో రూ.64.50 లక్షలు, ఎన్టీఆర్ కాలనీలో రూ.25.20 లక్షలు, సునందనపేట ప్రాంతంలో రూ.33.45 లక్షలు, మార్కండేయపురంలో రూ.24.50 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లు, రూ.2.21 కోట్లతో ఏర్పాటు చేసిన తాగునీటి పైప్ లైన్లు, కుళాయిలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమాలకు ప్రభుత్వం సమాన ప్రాధాన్యతమిస్తుందన్నారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రభుత్వం దేశ చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. ఇప్పటికే అనపర్తి గ్రామ పరిధిలో రూ.60 కోట్లు వెచ్చించి వివిధ అభివృద్ధి పనులను పూర్తిచేసినట్లు చెప్పారు. గతంలో ఏ ప్రభుత్వ హయాంలో ఇంతటి అభివృద్ధి జరగలేదని అన్నారు. గ్రామంలో అపరిష్కృతంగా ఉన్న తాగునీరు, రహదారులు, డ్రైనేజీ సదుపాయాలతో పాటు వివిధ మౌలిక సదుపాయాల కల్పనకు తన వంతు కృషి చేస్తున్నానన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రతిపక్ష పార్టీ నాయకులు చెప్పే కల్లబొల్లి, గారడీ మాటలు నమ్మొద్దని ప్రజలకు సూచించారు. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉంటేనే అభివృద్ధి, సంక్షేమం కొనసాగుతాయని, రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి అండగా నిలవాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కర్రి దాసు, ఎంపీటీసీ బండారు శ్రీనివాసరావు, ఉపసర్పంచ్ చిర్ల వీర్రాఘవరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్, రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ సత్తి రామకృష్ణారెడ్డి, రాష్ట్ర భట్రాజుల కార్పొరేషన్ డైరెక్టర్ షణ్ముఖి చిట్టిరాజు, పాదూరి డేవిడ్‌రాజు, వ్యవసాయ సలహామండలి చైర్మన్ పడాల శ్రీనివాసరెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ కోనాల సత్యనారాయణరెడ్డి, కర్రి సూర్యప్రకాష్‌రెడ్డి, పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు విజయకుమారి పాల్గొన్నారు.

నవరత్నాలతో అందరికీ మేలు

- దివాన్‌చెరువులో రూ.13.20 కోట్లతో అభివృద్ధి పనులు
- గడప గడపకూలో ఎమ్మెల్యే జక్కంపూడి రాజా


దివాన్‌చెరువులో ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జక్కంపూడి రాజా

రాజానగరం: ముఖ్యమంత్రి జగన్ అమలు చేసిన నవరత్న పథకాలతో రాష్ట్రంలో ప్రజలందరికీ మేలు జరుగుతోందని స్థానిక ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జక్కంపూడి రాజా అన్నారు. మండలంలోని దివాన్ చెరువులో శనివారం గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దివాన్‌చెరువులో రూ.13.20 కోట్లతో గడచిన నాలుగున్నరేళ్లలో అనేక అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. గత టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్న ఐదేళ్లలో ఈ గ్రామంలో కేవలం రూ. 54 లక్షలతోనే అభివృద్ధి పనులు జరిగాయన్నారు. జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి పనులతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలను కూడా అందించిందన్నారు. ఈ పథకాలన్నీ కొనసాగాలంటే రాబోయే ఎన్నికలలో వైఎస్సార్ సీపీకి ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ దూలం పెద్ద, మాజీ కన్వీనర్ మండారపు వీర్రాజు, నాయకులు గంగిశెట్టి సోమేశ్వరరావు, వేమగిరి కృష్ణ, పలివెల స్వామి, మార్గాని శ్రీను, యర్రంశెట్టి ధర్మరాజు, ప్రగడ చక్రి, ఆకుల శ్రీను, ఫణి, నాగు పాల్గొన్నారు.

మెట్టలో ఆశాజనకంగా నువ్వుల సాగు


రంగంపేటలో కళకళలాడుతున్న నువ్వుల పంట

రంగంపేట: మెట్ట ప్రాంతమైన రంగంపేట మండలంలోని పలు గ్రామాల్లో సాగు చేసిన నువ్వుల పంట ఆశాజనకంగా కనిపిస్తుంది. రైతులు గతంలో అధిక విస్తీర్ణంలో నువ్వుల సాగు చేసేవారు. అయితే ఆశించిన స్థాయిలో ధర రాకపోతుండడంతో సాగు విస్తీర్ణాన్ని తగ్గించేశారు. ప్రస్తుతం మండలంలోని సుమారు 125 ఎకరాల్లో మాత్రమే తమ అవసరాలకు వాడుకునేందుకు రైతులు నువ్వుల పంటను సాగు చేస్తున్నారు. పూత, పిందె, కాయలతో పంట కళకళలాడుతుంది. ఈ దశలో అక్కడక్కడా పంటపై చిన్నపురుగు ఆశించే అవకాశముందని, దానికి క్లోరోఫైరీఫాస్ 2.1 ఎంఎల్ లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలని మండల వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు.

చదువుకు ఆర్థిక సాయం

రాజమహేంద్రవరం రూరల్: నగరపాలకసంస్థ పరిధి 20వ డివిజన్‌కు చెందిన పవన్ కుమార్ అనే ప్రైవేటు ఉద్యోగికి ఆయన కుమారుల చదువు కోసం ఏపీ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ చందన నాగేశ్వర్ ఆర్థిక సాయం చేశారు. తన కార్యాలయంలో శనివారం రూ.5 వేలు అందజేశారు. ఈ సందర్భంగా పవన్ కుమార్ దంపతులు చందనకు కృతజ్ఞతలు తెలిపారు.

14న వల్లూరమ్మకు ప్రత్యేక పూజలు


అమ్మవారి ఆలయం వద్ద జక్కంపూడి విజయలక్ష్మి తదితరులు

సీతానగరం: వంగలపూడిలో వల్లూరమ్మ తల్లికి ఈనెల 14న ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తామని వైఎస్సార్ సీపీ పీఏసీ సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి తెలిపారు. ఆ గ్రామ నాయకులతో శనివారం సమావేశం నిర్వహించి, రుషి పంచమి సందర్భంగా అమ్మవారికి చేపట్టే కార్యక్రమాలపై చర్చించారు. జక్కంపూడి విజయలక్ష్మి మాట్లాడుతూ అమ్మవారికి ప్రీతికరమైన రుషి పంచమి సందర్భంగా ఆలయంలో కుంకుమ, ప్రత్యేక పూజలు నిర్వహిస్తామన్నారు. భక్తులందరూ తరలి వచ్చి ఈ కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఘంటా శ్రీనివాస్, నాయకులు కొంచ భాస్కరరావు, చల్లమళ్ల సుజీరాజు, పేరిచర్ల శ్రీనివాసరాజు, రంధి భారతీ దేవి, రంధి శంకరం, తిర్నాతి వెంకట సుబ్రహ్మణ్య ప్రసాద్ (చిన్నా), సలాది సుబ్రహ్మణ్యం, అంబటి రమణ పాల్గొన్నారు.

పీవీకి భారతరత్న ప్రకటనపై హర్షం


పీవీకి భారతరత్న ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేస్తున్న బ్రాహ్మణ సంఘం సభ్యులు

రంగంపేట: మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు భారతరత్న ప్రకటించడంపై మండల బ్రాహ్మణ సంఘం హర్షం వ్యక్తం చేసింది. శనివారం మండలంలోని జి.దొంతమూరులో జరిగిన మండల బ్రాహ్మణ సంఘ సమావేశంలో నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ శివరామకృష్ణంరాజు మాట్లాడుతూ పీవీ నరసింహారావు కష్ట సమయంలో భారత దేశాన్ని గ్లోబలైజేషన్‌తో ఆర్థిక శక్తిగా మలిచిన దార్శనికుడని కొనియాడారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు సాయిరాం, జిల్లా మేధావుల సెల్ కో–కన్వీనర్ ప్రసాద్, బ్రాహ్మణ సంఘం పెద్దలు మంగపతి, అవసరాల మహేశ్వరరావు, సాయి పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నీ విజేత రాజమహేంద్రవరం


ట్రోఫీ అందుకున్న రాజమహేంద్రవరం టీం కెప్టెన్ మూర్తి తదితరులు

రాజమహేంద్రవరం సిటీ: ఆంధ్ర ప్రదేశ్ ఎలక్ట్రిసిటీ కార్పొరేషన్స్ స్పోర్ట్స్ కౌన్సిల్ ఇంటర్ సర్కిల్ క్రికెట్ టోర్నమెంట్‌లో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకు చెందిన రాజమహేంద్రవరం ఆపరేషన్ సర్కిల్ టీమ్ విజేతగా నిలిచింది. నెల్లూరు వెంకటగిరి గ్రౌండ్స్‌లో ఈనెల 8, 9, 10 తేదీలలో ఈ టోర్నీ జరిగింది. ఈ సందర్భంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సూపరింటెండెంట్ ఇంజినీర్ టీం.. కెప్టెన్ టీవీఎస్ఎన్ మూర్తి సారథ్యంలో విజయం సాధించింది. శనివారం జరిగిన ఫైనల్‌లో విజయవాడ థర్మల్ పవర్ స్టేషన్ జట్టుపై గెలిచింది. ఏపీ పవర్ సెక్టార్‌లోని ఏపీ ట్రాన్స్‌కో, ఏపీ జెన్‌కో, ఏపీఈపీడీసీఎల్, ఏపీఎస్‌పీడీసీఎల్, ఏపీసీపీడీసీఎల్‌కు చెందిన 30 జట్లు టోర్నమెంట్‌లో పాల్గొన్నారు.

క్లుప్తంగా

పారిశుధ్య చర్యలు మరింత మెరుగుపరచాలి

పెదపూడి: గ్రామాల్లో పారిశుధ్య చర్యలు మరింత మెరుగుపరచాలని ఈఓపీఆర్డీ ఎం.సత్యనారాయణరెడ్డి అన్నారు. ఆయన పెదపూడి, పుట్టకొండ గ్రామాల్లో పారిశుధ్య చర్యలను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమల నివారణకు ఎబేట్ మందు పిచికారీ చేయాలన్నారు. గ్రామాల్లో ప్రజలకు క్లోరినేషన్ చేసిన తాగునీరు సరఫరా చేయాలన్నారు. గ్రామ పంచాయతీల్లో పన్నుల వసూళ్లు వేగంగా పూర్తి చేయాలన్నారు. ఆయన వెంట ఆయా గ్రామాల సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది ఉన్నారు.

ఘనంగా దోసాలమ్మ తీర్థం


దోసాలమ్మ అమ్మవారు

బిక్కవోలు: మండలంలోని కొమరిపాలెంలో కొలువైన దోసాలమ్మ తీర్థం శనివారం ఘనంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారికి కానుకలు సమర్పించుకుని, మొక్కుబడులు చెల్లించుకున్నారు.

కేంద్ర పథకాలపై ప్రచారం


బూరుగుపూడిలో పోస్టర్లు పంపిణీ చేస్తున్న బీజేపీ నాయకులు

మధురపూడి: కేంద్ర ప్రభుత్వం అమలు జరుపుతున్న సంక్షేమ పథకాలను ప్రచారం చేసేందుకు బీజేపీ చేపట్టిన పల్లెకు పోదాం కార్యక్రమం శనివారం కోరుకొండ మండలంలో జరిగింది. ఆ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ నీరుకొండ వీరన్న చౌదరి ఆధ్వర్యంలో బూరుగుపూడి, మధురపూడి, గాడాల గ్రామాల్లో ఆ పార్టీ నాయకులు పర్యటించారు. ఈ సందర్భంగా పోస్టర్లు, క్యాలెండర్లను ప్రజలకు పంపిణీ చేశారు. ఆయా గ్రామాల్లోని విద్యాసంస్థలు, హెల్త్ సెంటర్లను పరిశీలించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి బత్తిన వీరాంజనేయులు, జిల్లా కార్యవర్గ సభ్యులు తిరుమలనాథుని వేంకటేశ్వరరావు, నాయకులు ఖండవల్లి సాయి, ఎన్.నరేష్ పాల్గొన్నారు.

ఏడు శనివారాల వ్రతం ప్రారంభం


ప్రత్యేక అలంకరణలో వేంకటేశ్వర స్వామివారు

పెదపూడి: మండలంలోని సంపర వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో మాఘ మాసం సందర్భంగా స్వామివారికి ఏడు శనివారాల వ్రతం ఆలయ ప్రధాన అర్చకుడు ఖండవిల్లి హనుమంతాచార్యులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి పంచామృతాభిషేకాలు, తులసి పూజ, అమ్మవారికి కుంకుమ పూజలు చేశారు. భక్తులచే వ్రతాన్ని ఆచరింపచేశారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి అద్దంకి ముక్తేశ్వరరావు, నాగరాణి దంపతులు స్వామిని దర్శించుకుని పూజలు చేశారు.

జీవనజ్యోతి బీమాపై అవగాహన

మధురపూడి: ప్రధాన మంత్రి జీవన్‌జ్యోతి బీమా యోజనపై శనివారం కోరుకొండ మండలం గాదరాడలో అవగాహన కల్పించారు. యూనియన్ బ్యాంక్ పశ్చిమగానుగూడెం శాఖ, ఇంటిగ్రా మైక్రో సిస్టమ్ లిమిటెడ్ కంపెనీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. బ్యాంకు మేనేజర్ ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన ఖాతాదారులందరూ ఏడాదికి రూ.20, రూ.446 చొప్పున బ్యాంకులో జమచేసి, దాన్ని బీమా ప్రీమియంగా చెల్లించాలన్నారు. ప్రమాదవశాత్తూ మరణిస్తే రూ.5 లక్షలు, సహజ మరణం అయితే రూ.2 లక్షల బీమా లభిస్తుందన్నారు. కార్యక్రమంలో ఎం.సుధీర్ బాబు, గొల్లవిల్లి అశోక్‌కుమార్ పాల్గొన్నారు.

ఇంటి ముంగిటకే రేషన్


పందలపాకలో ఎంటీయూ వాహనం వద్ద రేషన్ తీసుకుంటున్న లబ్ధిదారులు

బిక్కవోలు: గతంలో టీడీపీ హయాంలో రేషన్ సరకుల కోసం లబ్ధిదారులు రోజుల తరబడి రేషన్ దుకాణాల చుట్టూ తిరగడమే కాకుండా నిత్యం గంటలకొద్దీ నిరీక్షించాల్సిన పరిస్థితి తలెత్తేది. కిలోమీటర్ల మేర నడుచుకుని వెళ్లాల్సి వచ్చేది. దీనివల్ల ప్రధానంగా కూలి పని చేసుకునేవారు, చిరుద్యోగులు ప్రతి నెలా రేషన్ సరకుల కోసం తిరగడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. వృద్ధులు, దివ్యాంగులైతే మరిన్ని అవస్థలకు లోనయ్యేవారు. అయితే వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రేషన్ వాహనాలను(ఎంటీయూ) అందుబాటులోకి తీసుకొచ్చి ఇంటి ముంగిటకే సరకులను అందిస్తున్నారు. దీంతో సుదూర ప్రాంతాలకు నడిచి వెళ్లాల్సిన అవస్థలతో పాటు రోజుల తరబడి పనులు మానుకుని తిరగాల్సిన దుస్థితి తప్పింది. ప్రభుత్వం సాయంపై నియోజకవర్గంలో అనపర్తి, బిక్కవోలు, పెదపూడి, రంగంపేట మండలాల్లోని రేషన్ కార్డుదారులంతా సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

నియోజకవర్గంలో

మండలం	రేషన్ కార్డులు
అనపర్తి	23,175
బిక్కవోలు	23,146
రంగంపేట	20,323
పెదపూడి	23,932
	90,576

రేషన్ కష్టాలు తీరాయి



గతంలో చాలా కష్టాలు పడితే గాని రేషన్ సరకులు వచ్చేవి కావు. వైఎస్సార్ సీపీ అధికారంలో వచ్చిన తరువాత రేషన్ కష్టాలు గట్టెక్కాయి. రేషన్ సరకుల కోసం నడుచుకుని ఉదయం వెళితే సర్వర్ పనిచేయడం లేదంటూ రోజుల తరబడి తిప్పేవారు. ప్రస్తుతం ఇంటి ముంగిటకే తీసుకొచ్చి సరకులిస్తున్నారు.

– కాల్వ రేకేలమ్మ, ఊలపల్లి

నడిచే కష్టం తప్పింది



రేషన్ సరకుల కోసం కిలోమీటర్ల దూరం నడిచే కష్టం, పనులు మానుకుని రోజూ రేషన్ దుకాణం చుట్టూ తిరగాల్సిన అవస్థ తప్పాయి. ఇంటి వద్దకే వచ్చి రేషన్ సరకులు ఇచ్చేలా ఏర్పాట్లు చేసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నాం. పేదల ప్రభుత్వానికి రుణపడి ఉంటాం.

– కర్రి సత్యవతి, పందలపాక

టీటీడీ సహకారంతో ఆలయాల అభివృద్ధి


ట్రస్టు సభ్యులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే జక్కంపూడి రాజా

- 115 దేవాలయాలకు రూ.11.50 కోట్లు మంజూరు
- కమిటీ సభ్యులకు చెక్కులు అందించిన ఎమ్మెల్యే జక్కంపూడి రాజా

రాజానగరం: తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) సహకారంతో నియోజకవర్గంలో పలు ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని స్థానిక ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జక్కంపూడి రాజా తెలిపారు. ఇందులో భాగంగా 115 దేవాలయాలకు రూ.11.50 కోట్లు మంజూరయ్యాయన్నారు. రాజానగరం మండలంలో 46, కోరుకొండ మండలంలో 38, సీతానగరం మండలంలో 28 ఆలయాలతో పాటు రాజమహేంద్రవరం రూరల్ మండలంలోని 3 ఆలయాల అభివృద్ధికి వీటికి కేటాయించారన్నారు. టీటీడీ శ్రీవాణి ట్రస్టు ద్వారా విడుదలైన రూ.45.44 లక్షలకు సంబంధించి చెక్కులను ఆయా ఆలయాల ట్రస్టు సభ్యులకు శనివారం అందజేశారు. వీటిలో నామవరంలోని శ్రీకృష్ణుని ఆలయానికి రూ.6.72 లక్షలు, కొత్త తుంగపాడులోని విష్ణ్వేశ్వరస్వామి ఆలయానికి రూ. 8 లక్షలు, సంపత్ నగరంలోని సీతారామాలయానికి రూ. 8 లక్షలు, వేంకటేశ్వరస్వామి ఆలయానికి రూ. 8 లక్షలు, కూనవరంలోని శ్రీకృష్ణుని ఆలయానికి రూ.6.72 లక్షల చొప్పున ఆయా కమిటీల సభ్యులకు అందజేశారు.

మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట


అనపర్తిలో సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి

- ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి
- అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు

అనపర్తి: మౌలిక సదుపాయాల కల్పన ద్వారా గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు. అనపర్తిలో రూ.3.89 కోట్ల వ్యయంతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను ఎమ్మెల్యే శనివారం ప్రారంభించారు. స్థానిక ఇందిరానగర్‌లో రూ.64.50 లక్షలు, ఎన్టీఆర్ కాలనీలో రూ.25.20 లక్షలు, సునందనపేట ప్రాంతంలో రూ.33.45 లక్షలు, మార్కండేయపురంలో రూ.24.50 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లు, రూ.2.21 కోట్లతో ఏర్పాటు చేసిన తాగునీటి పైప్ లైన్లు, కుళాయిలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమాలకు ప్రభుత్వం సమాన ప్రాధాన్యతమిస్తుందన్నారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రభుత్వం దేశ చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. ఇప్పటికే అనపర్తి గ్రామ పరిధిలో రూ.60 కోట్లు వెచ్చించి వివిధ అభివృద్ధి పనులను పూర్తిచేసినట్లు చెప్పారు. గతంలో ఏ ప్రభుత్వ హయాంలో ఇంతటి అభివృద్ధి జరగలేదని అన్నారు. గ్రామంలో అపరిష్కృతంగా ఉన్న తాగునీరు, రహదారులు, డ్రైనేజీ సదుపాయాలతో పాటు వివిధ మౌలిక సదుపాయాల కల్పనకు తన వంతు కృషి చేస్తున్నానన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రతిపక్ష పార్టీ నాయకులు చెప్పే కల్లబొల్లి, గారడీ మాటలు నమ్మొద్దని ప్రజలకు సూచించారు. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉంటేనే అభివృద్ధి, సంక్షేమం కొనసాగుతాయని, రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి అండగా నిలవాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కర్రి దాసు, ఎంపీటీసీ బండారు శ్రీనివాసరావు, ఉపసర్పంచ్ చిర్ల వీర్రాఘవరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్, రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ సత్తి రామకృష్ణారెడ్డి, రాష్ట్ర భట్రాజుల కార్పొరేషన్ డైరెక్టర్ షణ్ముఖి చిట్టిరాజు, పాదూరి డేవిడ్‌రాజు, వ్యవసాయ సలహామండలి చైర్మన్ పడాల శ్రీనివాసరెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ కోనాల సత్యనారాయణరెడ్డి, కర్రి సూర్యప్రకాష్‌రెడ్డి, పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు విజయకుమారి పాల్గొన్నారు.

నవరత్నాలతో అందరికీ మేలు

- దివాన్‌చెరువులో రూ.13.20 కోట్లతో అభివృద్ధి పనులు
- గడప గడపకూలో ఎమ్మెల్యే జక్కంపూడి రాజా


దివాన్‌చెరువులో ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జక్కంపూడి రాజా

రాజానగరం: ముఖ్యమంత్రి జగన్ అమలు చేసిన నవరత్న పథకాలతో రాష్ట్రంలో ప్రజలందరికీ మేలు జరుగుతోందని స్థానిక ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జక్కంపూడి రాజా అన్నారు. మండలంలోని దివాన్ చెరువులో శనివారం గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దివాన్‌చెరువులో రూ.13.20 కోట్లతో గడచిన నాలుగున్నరేళ్లలో అనేక అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. గత టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్న ఐదేళ్లలో ఈ గ్రామంలో కేవలం రూ. 54 లక్షలతోనే అభివృద్ధి పనులు జరిగాయన్నారు. జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి పనులతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలను కూడా అందించిందన్నారు. ఈ పథకాలన్నీ కొనసాగాలంటే రాబోయే ఎన్నికలలో వైఎస్సార్ సీపీకి ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ దూలం పెద్ద, మాజీ కన్వీనర్ మందారపు వీర్రాజు, నాయకులు గంగిశెట్టి సోమేశ్వరరావు, వేమగిరి కృష్ణ, పలివెల స్వామి, మార్గాని శ్రీను, యర్రంశెట్టి ధర్మరాజు, ప్రగడ చక్రి, ఆకుల శ్రీను, ఫణి, నాగు పాల్గొన్నారు.

14న వల్లూరమ్మకు ప్రత్యేక పూజలు


అమ్మవారి ఆలయం వద్ద జక్కంపూడి విజయలక్ష్మి తదితరులు

సీతానగరం: వంగలపూడిలో వల్లూరమ్మ తల్లికి ఈనెల 14న ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తామని వైఎస్సార్ సీపీ పీఏసీ సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి తెలిపారు. ఆ గ్రామ నాయకులతో శనివారం సమావేశం నిర్వహించి, రుషి పంచమి సందర్భంగా అమ్మవారికి చేపట్టే కార్యక్రమాలపై చర్చించారు. జక్కంపూడి విజయలక్ష్మి మాట్లాడుతూ అమ్మవారికి ప్రీతికరమైన రుషి పంచమి సందర్భంగా ఆలయంలో కుంకుమ, ప్రత్యేక పూజలు నిర్వహిస్తామన్నారు. భక్తులందరూ తరలి వచ్చి ఈ కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఘంటా శ్రీనివాస్, నాయకులు కొంచ భాస్కరరావు, చల్లమళ్ల సుజీరాజు, పేరిచర్ల శ్రీనివాసరాజు, రంధి భారతీ దేవి, రంధి శంకరం, తిర్నాతి వెంకట సుబ్రహ్మణ్య ప్రసాద్ (చిన్నా), సలాది సుబ్రహ్మణ్యం, అంబటి రమణ పాల్గొన్నారు.

మెట్టలో ఆశాజనకంగా నువ్వుల సాగు


రంగంపేటలో కళకళలాడుతున్న నువ్వుల పంట

రంగంపేట: మెట్ట ప్రాంతమైన రంగంపేట మండలంలోని పలు గ్రామాల్లో సాగు చేసిన నువ్వుల పంట ఆశాజనకంగా కనిపిస్తుంది. రైతులు గతంలో అధిక విస్తీర్ణంలో నువ్వుల సాగు చేసేవారు. అయితే ఆశించిన స్థాయిలో ధర రాకపోతుండడంతో సాగు విస్తీర్ణాన్ని తగ్గించేశారు. ప్రస్తుతం మండలంలోని సుమారు 125 ఎకరాల్లో మాత్రమే తమ అవసరాలకు వాడుకునేందుకు రైతులు నువ్వుల పంటను సాగు చేస్తున్నారు. పూత, పిందె, కాయలతో పంట కళకళలాడుతుంది. ఈ దశలో అక్కడక్కడా పంటపై చిన్నపురుగు ఆశించే అవకాశముందని, దానికి క్లోరోపైరీఫాస్ 2.1 ఎంఎల్ లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలని మండల వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు.

పీవీకి భారతరత్న ప్రకటనపై హర్షం


పీవీకి భారతరత్న ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేస్తున్న బ్రాహ్మణ సంఘం సభ్యులు

రంగంపేట: మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు భారతరత్న ప్రకటించడంపై మండల బ్రాహ్మణ సంఘం హర్షం వ్యక్తం చేసింది. శనివారం మండలంలోని జి.దొంతమూరులో జరిగిన మండల బ్రాహ్మణ సంఘ సమావేశంలో నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ శివరామకృష్ణంరాజు మాట్లాడుతూ పీవీ నరసింహారావు కష్ట సమయంలో భారత దేశాన్ని గ్లోబలైజేషన్‌తో ఆర్థిక శక్తిగా మలిచిన దార్శనికుడని కొనియాడారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు సాయిరాం, జిల్లా మేధావుల సెల్ కో–కన్వీనర్ ప్రసాద్, బ్రాహ్మణ సంఘం పెద్దలు మంగపతి, అవసరాల మహేశ్వరరావు, సాయి పాల్గొన్నారు.

చదువుకు ఆర్థిక సాయం

రాజమహేంద్రవరం రూరల్: నగరపాలకసంస్థ పరిధి 20వ డివిజన్‌కు చెందిన పవన్ కుమార్ అనే ప్రైవేటు ఉద్యోగికి ఆయన కుమారుల చదువు కోసం ఏపీ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ చందన నాగేశ్వర్ ఆర్థిక సాయం చేశారు. తన కార్యాలయంలో శనివారం రూ.5 వేలు అందజేశారు. ఈ సందర్భంగా పవన్ కుమార్ దంపతులు చందనకు కృతజ్ఞతలు తెలిపారు.

క్రికెట్ టోర్నీ విజేత రాజమహేంద్రవరం


ట్రోఫీ అందుకున్న రాజమహేంద్రవరం టీం కెప్టెన్ మూర్తి తదితరులు

రాజమహేంద్రవరం సిటీ: ఆంధ్ర ప్రదేశ్ ఎలక్ట్రిసిటీ కార్పొరేషన్స్ స్పోర్ట్స్ కౌన్సిల్ ఇంటర్ సర్కిల్ క్రికెట్ టోర్నమెంట్‌లో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకు చెందిన రాజమహేంద్రవరం ఆపరేషన్ సర్కిల్ టీమ్ విజేతగా నిలిచింది. నెల్లూరు వెంకటగిరి గ్రౌండ్స్‌లో ఈనెల 8, 9, 10 తేదీలలో ఈ టోర్నీ జరిగింది. ఈ సందర్భంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సూపరింటెండెంట్ ఇంజినీర్ టీం.. కెప్టెన్ టీవీఎస్ఎన్ మూర్తి సారథ్యంలో విజయం సాధించింది. శనివారం జరిగిన ఫైనల్‌లో విజయవాడ థర్మల్ పవర్ స్టేషన్ జట్టుపై గెలిచింది. ఏపీ పవర్ సెక్టార్‌లోని ఏపీ ట్రాన్స్‌కో, ఏపీ జెన్‌కో, ఏపీఈపీడీసీఎల్, ఏపీఎస్‌పీడీసీఎల్, ఏపీసీపీడీసీఎల్‌కు చెందిన 30 జట్లు టోర్నమెంట్‌లో పాల్గొన్నారు.